విద్యార్థులు మంచి ఆలోచనలతో ముందుకు సాగాలి

- సీనియర్ సివిల్ జడ్జి శ్రీవాణి

సమావేశంలో మాట్లాడుతున్న సీనియర్ సివిల్ జడ్జి శ్రీవాణి

మేళ్లచెర్వు, నవంబర్ 25 : విద్యార్థులు క్రమశిక్షణ, మంచి ఆలోచనలతో ముందుకు సాగాలని జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి శ్రీవాణి అన్నారు. మండ ల కేంద్రంలోని జడ్పీహెచ్ఎస్‌లో సోమవారం జరిగిన న్యాయ విజ్ఞాన సదస్సులో ఆమె హాజరై మాట్లాడారు. తప్పు చేస్తే పిల్లలకు కూడా శిక్ష తప్పదన్నారు. అనంతరం ఆమెను ఉపాధ్యాయులు సన్మానించారు. సమావేశంలో జిల్లా బార్ అసోసియేషన్ అధ్యక్షుడు సుదర్శన్‌రెడ్డి, కోదాడ రూరల్ సీఐ రజితారెడ్డి, ఎస్ఐ పరమేశ్, ఎంఈఓ వెంకట్‌రెడ్డి, కస్తూర్బా పాఠశాల ఎస్ఓ ప్రసన్న, న్యాయవాదులు పాల్గొన్నారు.

పెండింగ్ దరఖాస్తులు పరిష్కరించాలి : కలెక్టర్

దరఖాస్తులను స్వీకరిస్తున్న కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్

సూర్యాపేట, నవంబర్ 25 : ప్రజావాణిలో వచ్చిన పెండింగ్ దరఖాస్తులను వేగంగా పరిష్కరించాలని కలెక్టర్ తేజస్ నంద్‌లాల్ పవార్ అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో సోమవారం ప్రజావాణి నిర్వహించారు. సమస్యల పరిష్కారం కోసం ప్రజలు జిల్లా నలుమూలల నుంచి వస్తున్నారని సమస్యలను వేగంగా పరిష్కరించాలని సూచించారు. మొత్తం 34 దరఖాస్తులు రాగా వాటిని ఆయన ఆయా శాఖల అధికారులకు అందించారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రాంబాబు ఉన్నారు.

60ఫీట్ల రోడ్డులో విద్యార్థుల భద్రత పటిష్టం : ఎస్పీ

సీసీ కెమెరాలను ప్రారంభిస్తున్న ఎస్పీ సన్‌ప్రీత్ సింగ్

సూర్యాపేటటౌన్, నవంబర్ 25 : జిల్లా కేంద్రంలోని 60ఫీట్ల రోడ్డులో అత్యధిక విద్యా సంస్థలు ఉన్నాయని, ఆ ప్రాంతంలో విద్యార్థుల భద్రత ఇకపై పటిష్టంగా ఉంటుందని ఎస్పీ సన్‌ప్రీత్ సింగ్ అన్నారు. పలు విద్యాసంస్థల యాజమాన్యాల సహకారంతో 60ఫీట్ల రోడ్డులో ఏర్పాటు చేసిన 30 సీసీటీవీ కెమెరాలను సోమవారం ఆయన ప్రారంభించి మాట్లాడారు. విద్యార్థులపై వేధింపులు జరుగకుండా, వేగంగా వెళ్లే వాహనాలను అరికట్టడంలో, ఆకతాయిలకు అడ్డుకట్ట వేయడంలో ఈ కెమెరాలు ఉపయోగపడుతాయన్నారు. కమ్యూనిటీ పోలీస్ కార్యక్రమం ద్వారా ప్రజలు సీసీ కెమెరాల ఏర్పాటుకు ముందుకు వచ్చి సహకరించాలని ఆయన సూచించారు. షీటీం పోలీసుల తనిఖీలు ఎల్లప్పుడు ఉంటాయన్నారు. విద్యార్థులు మత్తు పదార్థాల జోలికి వెళ్లొద్దని సూచించారు. కార్యక్రమంలో సబ్ డివిజన్ డీఎస్పీ రవి, ఇన్‌స్పెక్టర్ రాజశేఖర్, ఎస్ఐలు కుశలవ, ఏడుకొండలు, వెంకట్‌రెడ్డి, విద్యాసంస్థల యాజమాన్యం కె.వెంకట్‌రెడ్డి, రమేశ్, గాలి రమేశ్, జయవేణుగోపాల్, హరి, సంతోశ్‌శర్మ, వనిల్‌కుమార్, శ్రీనివాస్ ఉన్నారు.

జీ-అరేనా హోటల్ నిర్మాణ పనులు త్వరితగతిన పూర్తి చేయాలి

- పర్యాటక అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ రమేశ్‌రెడ్డి


హోటల్ నిర్మాణ పనులను పరిశీలిస్తున్న పటేల్ రమేశ్‌రెడ్డి

సూర్యాపేట రూరల్, నవంబర్ 25 : జీ- అరేనా హోటల్ నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని రాష్ట్ర పర్యాటక కార్పొరేషన్ చైర్మన్, టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి పటేల్ రమేశ్‌రెడ్డి అన్నారు. జిల్లా కేంద్రంలోని పిల్లలమర్రి స్టేజి వద్ద ఎన్‌హెచ్ 65 వెంట తెలంగాణ టూరిజం ప్లాజా ఆధ్వర్యంలో నిర్మిస్తున్న జీ- అరేనా హోటల్ నిర్మాణ పనులను సోమవారం ఆయన పరిశీలించి మాట్లాడారు. జనవరి 4వరకు హోటల్ నిర్మాణం పూర్తి చేసి ప్రయాణికులకు అందుబాటులోకి తీసుకువస్తామని హోటల్ నిర్వాహకుడు సతీశ్ తెలిపారు. ఆయన వెంట గట్టు శ్రీనివాస్, షఫీఉల్లా, వెలుగు వెంకన్న, వల్దాసు దేవేందర్, తండు శ్రీనివాస్, ఫారుక్, ధర్మా, కరుణాకర్‌రెడ్డి పాల్గొన్నారు.

యూనియన్ బ్యాంకు సేవలను సద్వినియోగం చేసుకోవాలి

- మీలా మహదేవ్

ఎంజీ రోడ్ బ్రాంచ్‌ను ప్రారంభిస్తున్న మీలా మహదేవ్

సూర్యాపేటటౌన్, నవంబర్ 25 : యూనియన్ బ్యాంకు సేవలను ప్రజలను సద్వినియోగం చేసుకోవాలని ప్రముఖ పారిశ్రామికవేత్త మీలా మహదేవ్ అన్నారు. నూతన భవనంలోకి మార్చిన ఎంజీ రోడ్డు యూనియన్ బ్యాంకు బ్రాంచ్‌ను సోమవారం ఆయన ప్రారంభించి మాట్లాడారు. కార్యక్రమంలో యూనియన్ బ్యాంకు రీజినల్ హెడ్ ఎ.హనుమంతరెడ్డి, ఏజీఎంలు టి.సర్వేశ్, ఎన్.సుధాకర్ రావు, బ్రాంచ్ హెడ్ బి.లక్ష్మీజీ, బ్యాంకు సిబ్బంది, ఖాతాదారులు పాల్గొన్నారు.

స్పోర్ట్స్ కరాటే డూ అసోసియేషన్ జిల్లా నూతన కార్యవర్గం

స్పోర్ట్స్ కరాటే డూ అసోసియేషన్ జిల్లా నూతన కార్యవర్గం

సూర్యాపేటటౌన్, నవంబర్ 25 : తెలంగాణ స్పోర్ట్స్ కరాటే డూ అసోసియేషన్(టీఎస్‌కేడీఏ) రాష్ట్ర అధ్యక్షుడు, టీపీసీసీ అధ్యక్షుడు ఎమ్మెల్సీ బి.మహేశ్‌కుమార్‌గౌడ్ ఆదేశాల మేరకు సూర్యాపేట జిల్లా స్పోర్ట్స్ కరాటే డూ అసోసియేషన్ నూతన కార్యవర్గాన్ని సోమవారం ఎన్నుకున్నారు. జిల్లా అధ్యక్షుడిగా డాక్టర్ ఎ.రవిబాబు, ఉపాధ్యక్షుడిగా షేక్ తాహేర్ పాషా, లీగల్ అడ్వైజర్‌గా జి.అశోక్, ప్రధాన కార్యదర్శిగా షేక్ సయ్యద్, కోశాధికారిగా షేక్ సయ్యద్ ఖాసీం, జాయింట్ సెక్రటరీగా ఎస్.డీ.రియాజుద్దీన్ తదితరులను ప్రకటించారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్ NAMASTHE TELANGANA CLASSIFIEDS

వధువు కావలెను
కోమట్లు లేక బి.సి. అమ్మాయి కావలెను. కోమట్ల అబ్బాయి 36, M.Sc., ప్రైవేట్ లెక్చరర్, వ్యవసాయం, 30 వేలు, ఆస్తి 50 లక్షలు నల్లగొండ సెల్:9121325068.
NLG-

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం... మన "నమస్తే తెలంగాణ" క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం...
ప్రతి 4 లైన్ల క్లాసిఫైడ్‌కు 200/- ప్రతి అదనపు లైన్‌కు 50/-
Note: 3+1 Scheme Available
Minimum 4 Lines, Extra Line - Extra Amount
5% GST అదనం
మరిన్ని వివరాలకు:
నమస్తే తెలంగాణ యూనిట్ కార్యాలయం, గ్రా: చర్లపల్లి, మం: నల్లగొండ.
నల్లగొండ: 9182777626 | నల్లగొండ: 9182777635 | దేవరకొండ: 9182777635
హాలియా: 9182777059 | సూర్యాపేట: 9182777630 | భువనగిరి: 9182777638
మిర్యాలగూడ: 9182777059 | కోదాడ: 9182777630 | పోచంపల్లి: 9182777638

అభిమాన నేతకు తోడుగా..

- మాజీ మంత్రి కేటీఆర్‌కు స్వాగతం పలికిన జిల్లా నేతలు
- భారీగా తరలివచ్చిన బీఆర్ఎస్ శ్రేణులు, అభిమానులు


చిట్యాల :కేటీఆర్‌కు స్వాగతం పలికేందుకు వచ్చిన మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య, జడ్పీ మాజీ చైర్మన్ బండ నరేందర్‌రెడ్డి, నాయకులు

కేటీఆర్‌కు స్వాగతం పలికేందుకు దేవరకొండ నుంచి పోచంపల్లికి వెళ్తున్న మాజీ ఎమ్మెల్యే రవీంద్రకుమార్, బీఆర్ఎస్ నాయకులు

చిట్యాల, నవంబర్ 25 : మహబూబాబాద్ జిల్లాలోని మానుకోటలో నిర్వహించే మహా ధర్నా కార్యక్రమంలో పాల్గొనేందుకు వెళ్తున్న బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌కు సోమవారం చిట్యాల వద్ద మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య ఆధ్వర్యంలో ఘన స్వాగతం పలికారు. బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, ప్రజా ప్రతినిధులు తరలివచ్చి కేటీఆర్‌పై పూల వర్షం కురిపించారు. స్వాగతం పలికిన వారిలో జడ్పీ మాజీ చైర్మన్ బండ నరేందర్‌రెడ్డి, నాయకులు చెరుకు సుధాకర్, మున్సిపల్ వైస్ చైర్మన్ కూరెళ్ల లింగయ్య, నాయకులు కొలను వెంకటేశ్, సుంకరి యాదగిరి, జడల ఆదిమల్లయ్య, గోధుమగడ్డ జలంధర్‌రెడ్డి, దేవరపల్లి సత్తిరెడ్డి, మెండె సైదులు, శేపూరి రవీందర్, ఆగు అశోక్, నర్సింహ, ఎల్లయ్య, జిట్ట బొందయ్య మేడి ఉపేందర్, మాజీ సర్పంచులు, ఎంపీటీసీలు ఉన్నారు.

నకిరేకల్‌లో..

నకిరేకల్ : బీఆర్ఎస్ వర్కిం గ్ ప్రెసిడెంట్ కేటీఆర్ నకిరేకల్ బైపాస్‌లోని చందంపల్లి ఫ్లైఓవర్ వద్ద కొద్దిసేపు ఆగారు. నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య, బీఆర్ఎస్ శ్రేణులు కేటీఆర్‌కు ఘనస్వాగతం పలికారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు ప్రగడపు నవీన్‌రావు, మాజీ జడ్పీటీసీ ధనలక్ష్మి నగేశ్‌గౌడ్, మున్సిపల్ మాజీ చైర్మన్ రాచకొండ శ్రీనివాస్‌గౌడ్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కొప్పుల ప్రదీప్‌రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ గొర్ల సరితావీరయ్య, నాయకులు నోముల కేశవ రాజు, పేర్ల కృష్ణకాంత్ పాల్గొన్నారు.

తరలిన బీఆర్ఎస్ నాయకులు

చందంపేట(దేవరకొండ) : బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మహబూబాబాద్‌కు వెళ్తున్న సందర్భంగా భూదాన్ పోచంపల్లి వద్ద ఆయనకు స్వాగతం పలికేందుకు పార్టీ జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్ ఆధ్వర్యంలో నియోజకవర్గ పార్టీ శ్రేణులు సోమవారం తరలివెళ్లారు. అనంతరం పోచంపల్లిలో కేటీఆర్‌కు మాజీ ఎమ్మెల్యే రవీంద్రకుమార్ బొకే అందించి, శాలువాతో సత్కరించారు. తరలి వెళ్లిన వారిలో బీఆర్ఎస్ మండలాధ్యక్షులు దస్రూనాయక్, టీవీఎన్.రెడ్డి, వెంకటేశ్వర్‌రావు, నాయకులు శ్రీనివాస్‌గౌడ్, గిరిజన మాజీ సర్పంచుల ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు జర్పుల లోక్యానాయక్, శంకర్‌నాయక్, మోహన్, బాలవర్ధిరాజు, వేముల రాజు, కృష్ణ పాల్గొన్నారు.

- మర్రిగూడ : బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌కు స్వాగతం పలికేందుకు మండలానికి చెందిన బీఆర్ఎస్ నాయకులు సోమవారం మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి ఆధ్వర్యంలో చౌటుప్పల్‌కు తరలివెళ్లారు. వెళ్లిన వారిలో మాల్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ దంటు జగదీశ్, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు తోటకూరి శంకర్ యాదవ్, నాయకులు రామకృష్ణ, రామిడి వెంకటరమణారెడ్డి, అయిలీ లక్ష్మీనర్సింహ, కొట్టం జంగయ్య, మాజీ సర్పంచులు చెర్కు లింగంగౌడ్ పాల్గొన్నారు.

మర్రిగూడ :కేటీఆర్‌కు స్వాగతం పలికేందుకు వచ్చిన మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు

చిట్యాలలో కేటీఆర్‌కు బొకే అందిస్తున్న బీఆర్ఎస్ నాయకుడు కంచర్ల కృష్ణారెడ్డి, నాయకులు, కార్యకర్తలు

శాలిగౌరారం : అర్వపల్లిలో కేటీఆర్‌కు స్వాగతం పలికేందుకు తరలివెళ్లిన బీఆర్ఎస్ శ్రేణులు

పాఠశాలల్లో మౌళిక వసతుల కల్పనకు చర్యలు

- కలెక్టర్ ఇలా త్రిపాఠి

తరగతి గదిని ప్రారంభిస్తున్న కలెక్టర్, ఎమ్మెల్యే వీరేశం

నకిరేకల్, నవంబర్ 25 : నకిరేకల్ జడ్పీహెచ్ఎస్‌లో విద్యార్థులకు మౌళిక వసతులు కల్పించేందుకు చర్యలు తీసుకుంటానని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. పాఠశాలలో ఎమ్మెల్యే నిధులు రూ.15 లక్షలతో నిర్మించిన తరగతి గదులను సోమవారం ఎమ్మెల్యే వేముల వీరేశంతో కలిసి ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పాఠశాలలో మరుగుదొడ్లు సరిగా లేవని తన దృష్టికి వచ్చిందని, 24 గంటల్లో వాటిని ఏర్పాటు చేయిస్తానని హామీ ఇచ్చారు. విద్యార్థులు బాగా చదివి ఉన్నత స్థాయికి ఎదుగాలని సూచించారు. అనంతరం విద్యార్థులకు ఉచితంగా షూ పంపిణీ చేశారు. నకిరేకల్ పట్టణంలోని ఏరియా ఆస్పత్రిలో ఉద్దీపన ఫౌండేషన్ ఆధ్వర్యంలో పుష్పగిరి కంటి ఆస్పత్రి సహకారంతో నిర్వహించిన ఉచిత నేత్ర శస్త్ర చికిత్స శిబిరాన్ని కలెక్టర్, ఎమ్మెల్యే ప్రారంభించారు. కొత్తగా నిర్మించిన 100 పడకల ఆస్పత్రిని త్వరలో ప్రారంభిస్తామన్నారు. కార్యక్రమంలో డీఈఓ భిక్షపతి, పుష్పగిరి కంటి ఆస్పత్రి చైర్మన్ ఆర్. గోవింద హరి, మున్సిపల్ చైర్మన్ చౌగోని రజితాశ్రీనివాస్, డీసీఎంఎస్ మాతృనాయక్, ఆస్పత్రి సూపరింటెండెంట్ శోభారాణి, కంటి ఆస్పత్రి జనరల్ మేనేజర్ రాజేశ్, డాక్టర్ విజయ్‌కిరణ్, ఎంఈఓ మేక నాగయ్య, మున్సిపల్ వైస్ చైర్మన్ మురారిశెట్టి ఉమారాణీకృష్ణమూర్తి, పాఠశాల హెచ్ఎం కోదాటి రాములు, నాయకులు పాల్గొన్నారు.

భక్తి భావంతో మానసిక ప్రశాంతత

- మాజీ ఎమ్మెల్యే కిశోర్‌కుమార్


పూజలో పాల్గొన్న ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్

శాలిగౌరారం, నవంబర్ 25 : భక్తి భావంతో మానసిక ప్రశాంతత నెలకొంటుందని తుంగతుర్తి మాజీ ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్ అన్నారు. కార్తిక మాసాన్ని పురస్కరించుకొని సోమవారం స్థానిక శివాలయంలో భూపతి ఉపేందర్ గౌడ్,తిరుపతమ్మ ఆధ్వర్యంలో నిర్వహించిన శివ పడిపూజలో మాజీ ఎమ్మెల్యే పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఆయన వెంట బీఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు గుండ్లపెల్లి రవీందర్, నాయకులు మాదగోని నాగయ్యగౌడ్, భూపతి వెంకటేశ్వర్లు, రాగి దావీద్, బొడ్డు పరమేశ్, ఎడ్ల శేఖర్‌రెడ్డి ఉన్నారు.

మాజీ సర్పంచ్‌కు పరామర్శ

మండలంలోని గురజాల గ్రామ మాజీ సర్పంచ్, బీఆర్ఎస్ నాయకుడు గుండా శ్రీనివాస్ తండ్రి కిష్టయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. సోమవారం మాజీ ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్ ఆయన ఇంటికి వెళ్లి కిష్టయ్య చిత్రపటానికి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆయన వెంట బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు అయితగోని వెంకన్నగౌడ్, నాయకులు కట్టా వెంకట్‌రెడ్డి, మామిడి సర్వయ్య, గుజిలాల్ శేఖర్‌బాబు, కమలాకర్, రాచకొండ గణేశ్, అశోక్, తీగల వెంకన్న ఉన్నారు.

బాలల మేధో వికాసానికి చదరంగం దోహదం

- సబ్‌కలెక్టర్ నారాయణ్ అమిత్

చెస్ క్రీడాకారిణి దివ్యశ్రీతో కలిసి చెక్ ఆడుతున్న అదనపు కలెక్టర్

మిర్యాలగూడ, నవంబర్ 25 : చదరంగం క్రీడ బాలల మేధో వికాసానికి పదును పెడుతుందని సబ్ కలెక్టర్ నారాయణ్ అమిత్ అన్నారు. సోమవారం పట్టణంలోని రెడ్డికాలనీలో ఏర్పాటు చేసిన డైమండ్ చెస్ అకాడమిని ఆయన ప్రారంభించి మాట్లాడారు. ఈ సందర్భంగా ఇంటర్నేషనల్ చెస్ క్రీడాకారిణి మాశెట్టి దివ్యశ్రీతో కొద్దిసేపు చెస్ ఆడారు. కార్యక్రమంలో తాసీల్దార్ హరిబాబు, లయన్స్ క్లబ్ సెక్రటరీ మాశెట్టి శ్రీనివాస్, మాశెట్టి గీత పాల్గొన్నారు.

వాడపల్లి చెక్‌పోస్ట్ తనిఖీ

దామరచర్ల : మండలంలోని వాడపల్లి సరిహద్దు చెక్‌పోస్ట్‌ను సోమవారం సబ్ కలెక్టర్ అమిత్ నారాయణన్ తనికీ చేశారు. రికార్డులను పరిశీలించి వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట తాసీల్దార్ జవహార్ లాల్ ఉన్నారు.

డంపింగ్ యార్డు కాలుష్యాన్ని నివారించాలని ధర్నా

ఆందోళన చేస్తున్న వారితో మాట్లాడుతున్న ఎమ్మెల్యే బీఎల్ఆర్

మిర్యాలగూడ రూరల్, నవంబర్ 25 : పట్టణ శివారులోని రాంనగర్ బంధం సమీపంలో ఏర్పాటు చేసిన డంపింగ్ యార్డు నుంచి వెదజల్లుతున్న కాలుష్యం, పొగతో తాము ఇబ్బందులు పడుతున్నామని, దానిని నివారించాలని కోరుతూ గ్రామస్తులు, పట్టణ శివారు కాలనీల వారు సోమవారం యార్డు వద్ద ధర్నా చేపట్టారు. చెత్తను తరలించే వాహనాలను అడ్డుకొని నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డంపింగ్ యార్డులో చెత్తను కాల్చడం వల్ల దుర్వాసన, పొగతో తాము అనారోగ్యం బారిన పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి అక్కడికి చేరుకొని గ్రామస్తులతో మాట్లాడారు. యార్డులో చెత్తను కాల్చకుండా వాటితో ఎరువును తయారు చేసేలా చర్యలు తీసుకుంటానని హామీ ఇవ్వడంతో గ్రామస్తులు ఆందోళన విరమించారు.

విద్యార్థినులకు శానిటరీ ప్యాడ్స్ అందజేత

నీలగిరి, నవంబర్ 25 : పట్టణంలోని బాలికల జూనియర్ కళాశాల, బాలికల ఉన్నత పాఠశాల, బోయవాడ హైస్కూల్, మాన్‌ఫోర్ట్ స్కూల్, సెంట్ ఆల్ఫోన్స్ హైస్కూల్ బాలికలకు రూ. 30వేల విలువైన శానిటరీ ప్యాడ్స్‌ను ఐఎంఏ జిల్లా అధ్యక్షురాలు డాక్టర్ అనితారాణి, మాజీ అధ్యక్షుడు డాక్టర్ ఏసీహెచ్ పుల్లారావు సోమవారం అందించారు. కార్యక్రమంలో ఐఎంఏ జిల్లా ఉపాధ్యక్షురాలు డాక్టర్ రాజేశ్వరి, బాలికల జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ సుధారాణి, హెచ్ఎం పెంటయ్య, కిరణ్, సుజాత, హేమామాలిని, ఆనంద్, అనిత పాల్గొన్నారు.

ఎన్‌సీసీ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం

రామగిరి, నవంబర్ 25 : ఎన్‌సీసీ అవిర్భావ దినోత్సవం సందర్భంగా జిల్లా కేంద్రంలోని నాగార్జున డిగ్రీ కళాశాలలో సోమవారం ఎన్‌సీసీ క్యాడెట్స్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం నిర్వహించారు. కార్యక్రమాన్ని ఎన్‌సీసీ బెటాలియన్ కమాండెంట్ ఆఫీసర్ కల్నల్ లక్ష్మారెడ్డి, ఎన్జీ కళాశాల ప్రిన్సిపాల్ సముద్రాల ఉపేందర్ ప్రారంభించారు. కార్యక్రమంలో రెడ్‌క్రాస్ సొసైటీ ప్రతినిధి మర్రెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

ఓటరు జాబితాపై నేడు అఖిలపక్ష సమావేశం

చిట్యాల, నవంబర్ 25 : సవరించిన ముసాయిదా ఓటరు జాబితాపై అభ్యంతరాలను స్వీకరించి, చర్చించేందుకు మంగళవారం మధ్యాహ్నం 3 గంటలకు స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో అఖిలపక్ష సమావేశాన్ని నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ జయలక్ష్మి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. అన్ని రాజకీయ పార్టీల నాయకులు హాజరు కావాలని కోరారు.

ఘనంగా దత్తాత్రేయ విగ్రహ ప్రతిష్ఠ

త్రిపురారం, నవంబర్ 25: మండల కేంద్రంలో అడవిదేవులపల్లికి వెళ్లే రోడ్డులో దత్తాత్రేయ స్వామి, వినాయక విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమాన్ని సోమవారం వైభవంగా నిర్వహించారు. ఎమ్మెల్యే కుందూరు జయవీర్‌రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ అనుముల పాండమ్మా శ్రీనివాస్‌రెడ్డి, ముడిమళ్ల బుచ్చిరెడ్డి, మాజీ సర్పంచ్ అనుముల శ్రీనివాస్‌రెడ్డి, నాయకులు అనుముల వెంకట్‌రెడ్డి, మార్తి భరత్‌రెడ్డి, నిడమనూరు మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బుసిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, నాయకులు పాల్గొన్నారు.

పదవ తరగతి విద్యార్థులకు స్నాక్స్ అందజేత

చందంపేట(దేవరకొండ), నవంబర్ 25 : దేవరకొండ పట్టణంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో పదో తరగతి విద్యార్థులకు స్టడీ అవర్స్ సమయంలో అవసరమైన స్నాక్స్‌ను సోమవారం బీఆర్ఎస్ పార్టీ నాయకుడు వడ్త్య రమేశ్‌నాయక్ అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పదో తరగతి వార్షిక పరీక్షలు పూర్తయ్యే వరకు విద్యార్థులకు స్నాక్స్ అందించనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం చేరుపల్లి శ్రీనివాస్, ఇద్దంపల్లి హెచ్ఎం నాగిళ్ల గోవర్ధన్, స్నాక్స్ ఇన్‌చార్జ్ రవి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

రాష్ట్ర స్థాయి హాకీ పోటీలకు అక్కెనపల్లి విద్యార్థులు

నార్కట్‌పల్లి, నవంబర్ 25 : ఈ నెల 21న నల్లగొండ జిల్లా కేంద్రంలో మేకల అభినవ్ స్టేడియంలో జరిగిన ఉమ్మడి నల్లగొండ జిల్లాస్థాయి హాకీ పోటీల్లో మండలంలోని అక్కెనపల్లి జడ్పీహెచ్ఎస్ విద్యార్థులు ప్రతిభ కనబర్చి రాష్ట్ర స్థాయికి ఎంపికైనట్లు హెచ్ఎం నడింపల్లి వెంకటేశం తెలిపారు. సోమవారం పాఠశాలలో విద్యార్థులను అభినందించి మాట్లాడారు. ఈ నెల 29 నుంచి కరీంనగర్ జిల్లా హుజూరాబాద్‌లో జరిగే రాష్ట్రస్థాయి పోటీల్లో విద్యార్థులు ఉమ్మడి జిల్లా తరపున పాల్గొననున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో పీఈటీ ఎండీ ఇమామ్ కరీం, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో కార్తిక చివరి సోమవారం

రామగిరి/నార్కట్‌పల్లి, నవంబర్ 25 : కార్తిక మాసం చివరి సోమవారం పురస్కరించుకొని జిల్లా వ్యాప్తంగా ముక్కంటి ఆలయాలకు భక్తులు పోటెత్తారు. ఆలయాల్లో పరమశివుడికి పంచామృత, మహాన్యాసపూర్వక రుద్రాభిషేకాలు నిర్వహించారు. రాత్రి నందదీపం, దీపోత్సవం చేపట్టారు. పానగల్‌లోని ఛాయా సోమేశ్వరాలయంలో మహిళలు అధిక సంఖ్యలో తరలివచ్చి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ కమిటీ చైర్మన్ గంట్ల అనంతరెడ్డి ఆధ్వర్యంలో అభిషేకాలు చేశారు. పచ్చల సోమేశ్వరాలయం, వేంకటేశ్వరాలయం, నల్లగొండ తులసీనగర్‌లోని కాశీవిశ్వేశ్వరాలయాలకు భక్తులు పోటెత్తారు. నార్కట్‌పల్లి మండలం చెర్వుగట్టులోని పార్వతీజడల రామలింగేశ్వర స్వామి దేవస్థానం, వాడపల్లి మీనాక్షి అగస్త్యేశ్వర స్వామి ఆలయాలకు వివిధ ప్రాంతల నుంచి భక్తులు అధిక సంఖ్యలో తరలివెళ్లి పూజలు నిర్వహించారు.

నల్లగొండ ఇన్‌చార్జి ఎస్పీగా సన్‌ప్రీత్ సింగ్

సెలవుపై వెళ్లిన ఎస్పీ శరత్ చంద్ర పవార్

నీలగిరి, నవంబర్ 25 : నల్లగొండ ఎస్పీ శరత్ చంద్ర పవార్ సెలవుపై వెళ్లారు. వ్యక్తిగత కారణాలతో ఆయన సోమవారం నుంచి 10 రోజులపాటు సెలవు పెట్టారు. దాంతో సూర్యాపేట ఎస్పీ సన్‌ప్రీత్ సింగ్‌ను ఇన్‌చార్జి ఎస్పీగా నియమిస్తూ పోలీసు ఉన్నతాధికారులు ఉత్తర్వులు జారీ చేశారు.

పోలీస్ గ్రీవెన్స్‌లో 25 దరఖాస్తులు

జిల్లా పోలీసు కార్యాలయంలో సోమవారం గ్రీవెన్స్‌డే నిర్వహించారు. అదనపు ఎస్పీ రాములునాయక్ తన చాంబర్‌లో బాధితుల నుంచి ఫిర్యాదులు స్వీకరించారు. 25 ఫిర్యాదులు రాగా సంబంధిత పోలీస్ స్టేషన్ అధికారులతో మాట్లాడి బాధితులకు న్యాయం చేయాలని ఆదేశించారు. సమస్యలను క్షేత్రస్థాయిలో పరిశీలించాలని ఆదేశించారు.

ఆత్మీయ సమ్మేళనాన్ని విజయవంతం చేయాలి

మిర్యాలగూడటౌన్, నవంబర్25 : డిఫరెంట్లీ ఏబుల్ వెల్ఫేర్ ఎంప్లాయీస్ యూనియన్ ఆధ్వర్యంలో హైదరాబాద్‌లో డిసెంబర్ 1న నిర్వహించనున్న దివ్యాంగుల ఆత్మీయ సమ్మేళనాన్ని విజయవంతం చేయాలని యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఉప్పల సురేంద్రకుమార్ కోరారు. సోమవారం స్థానిక విలేకరులతో మాట్లాడుతూ జిల్లా నుంచి అత్యధిక సంఖ్యలో దివ్యాంగులు పాల్గొని తమ సత్తా చాట